నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

శుక్రవారం 6 అక్టోబర్ 2023 | KAMAREDDY | పేజీలు : 12
FRIDAY, OCTOBER 6, 2023 | | PAGES




బాన్సువాడలో మున్నూరు కాపు కుల సంఘ సభ్యులతో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం

# చరిత్ర తిరగరాయాలె..

'మంత్రి పదవులు చాలాసార్లు చేశా. అత్యున్నత స్థానమైన, రాజ్యాంగబద్ధ పదవిఅయిన స్పీకర్‌గా ఉన్నా. ఇంతకు మించిన పదవులు నాకొద్దు. ఇప్పటిదాకా చాలామంది స్పీకర్‌గా చేసిన వారు తర్వాతి ఎన్నికల్లో ఓడిపోయింద్రు. చరిత్ర చెబుతున్నది అదే. కానీ మీరు చరిత్రను తిరగరాయాలె. నేను మీతో మమేకమయ్యా. ఏ అవసరమున్నా తీర్చిన. మీరు నన్ను ఆశీర్వదించి ఎన్నికల్లో గెలిపించి కొత్త చరిత్రను లిఖించాలె.'

– స్పీకర్ పోచారం

- మీకోసం ఎంతో చేశా.. ఆశీర్వదించండి
- స్పీకర్‌గా పనిచేసిన వారు ఓడిపోతారన్నది గతం
- నన్ను గెలిపించి చరిత్రను మార్చాలె..
- సభాపతి పోచారం
- నియోజకవర్గంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

మధ్య పేజీల్లో..

## 6,61,163

- తేలిన జిల్లా ఓటర్ల లెక్క
- పురుషుల కన్నా మహిళా ఓటర్లే అధికం

వివరాలు IV

- కానిస్టేబుల్ ఫలితాల్లో జిల్లా వాసుల ప్రతిభ
- పెద్ద సంఖ్యలో ఎంపికైన యువత
- కోకల్‌దాస్ తండాలో ఒకే ఇంట్లో నలుగురు..
- షేకాపూర్‌లో ముగ్గురు అన్నదమ్ములు..
- రావుట్లలో భార్యాభర్తల ఎంపిక
- మొన్న జాబ్.. నిన్న పెండ్లి.. తిమ్మారెడ్డి జంటకు తీపిగుర్తు





బుధవారం జాబ్.. గురువారం వివాహ బంధంతో ఒక్కటైన సురేశ్, శిరీష

# పట్టుబట్టి.. కొలువు కొట్టి..

కానిస్టేబుల్ పరీక్షా ఫలితాల్లో ఉమ్మడి జిల్లా వాసులు ప్రతిభ చాటారు. పట్టుబట్టి కొలువు కొట్టారు. నిజామాబాద్ జిల్లాలో 648 మంది, కామారెడ్డిలో 403 మంది ఎంపికయ్యారు. ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత శిక్షణ శిబిరాల్లో ట్రైనింగ్ తీసుకున్న వారిలో చాలా మంది ఉద్యోగాలు సాధించారు. యువత కోసం కేసీఆర్ సర్కారు భారీగా జాబ్ నోటిఫికేషన్లు ఇచ్చింది. అన్ని విభాగాలు కలిపి లక్షకుపైగా ఉద్యోగాల భర్తీకి ప్రకటనలు జారీ చేసింది. గ్రూప్స్‌తోపాటు పోలీసు, రెవెన్యూ, హెల్త్ తదితర విభాగాల్లో వేలాదిగా ఉన్న ఖాళీలను భర్తీ చేసింది. ఈ క్రమంలోనే ఇటీవల పోలీసు కానిస్టేబుళ్ల ఎంపిక పరీక్ష నిర్వహించి, తాజాగా ఫలితాలు విడుదల చేసింది. ఉమ్మడి జిల్లా యువత సత్తా చాటి జాబ్ సాధించారు. ఒకే ఇంట్లో నలుగురు, మరో ఇంట్లో ముగ్గురు ఇలా కలల కొలువులను దక్కించుకున్నారు.

వివరాలు 4లో

–ఎల్లారెడ్డి/మద్నూర్/సిరికొండ/వర్ని, అక్టోబర్ 5



దడ్గి శివారులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే షిండే

# నేడు హరీశ్‌రావు.. రేపు కేటీఆర్

- బిచ్కుందకు వైద్యారోగ్య శాఖ మంత్రి
- కామారెడ్డికి రామన్న
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యేలు

వివరాలు IV లో...


